ఒక భూమి
ఒక ఇల్లు

దశ 1 వెతకండి మరియు కనుగొనండి

తరగతి 3, 4 & 5

కార్యాచరణ పుస్తకం

Dear Children,

There is a tiny virus outside, which is not so nice
and we are all staying safe in our houses like little mice.
Don't we all wish we had something to do,
a run in the field or a game of peek-a-boo or stapoo.
So why just sit in the house and dilly-dally
Let's all gather for an activity with our family.
And One Earth - One Home is the best way
To spend your time exploring nature today.
So, hello and welcome to a journey of fun,
where only 3 steps are taken one by one.

హలో! మీ అందరికీ 'ఒక భూమి – ఒక ఇల్లు' కార్యక్రమానికి స్వాగతం.

మీతో పాటు, మీ ఇంట్లో నివసించే ఇతర జీవులు కూడా ఉన్నాయని మీకు తెలుసా?
చక్కెర దగ్గర ఉన్న చీమలు లేదా సమీపంలోని చెట్టుపై పక్షుల గానం లేదా 180 డిగ్రీలలో ఒక సాలీడు తన వలయంలో ఊగుతూ ఉండటం మీరు చూసి ఉండవచ్చు.

మనం మన గ్రహం – భూమిని అనేక మొక్కలు మరియు జంతువులతో పంచుకుంటాము. అవి అడవుల్లో ఉన్నా, మన వనరులను జాగ్రత్తగా ఉపయోగిస్తు మన ఇళ్ళలో ఉన్నా వాటిని మనం గౌరవించాలి.

కాబట్టి, మన సరదా ప్రయాణాన్ని ప్రారంభిద్దాం, ఇందులో 3 ప్రధాన దశలను ఒక్కొక్కటిగా తీసుకుంటాము.

దశ 1 – వెతకండి మరియు కనుగొనండి

దశ 2 – చూడండి మరియు నేర్చుకోండి

దశ 3 – చర్చించండి మరియు చేయండి

సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన గ్రహం కోసం
మనమందరం కలిసి మన ఇళ్ళను ప్రకృతికి అనుకూలమైనవిగా చేసుకుందాం

తల్లిదండ్రులకు / సంరక్షకులకు గమనిక

"ఒక భూమి-ఒక ఇల్లు" అనేది ఒక చిన్న 10 వారాల కార్యక్రమం. వారానికి 30 నిమిషాల కార్యాచరణ సమయం మాత్రమే అవసరం.

- వర్క్‌షీట్‌లను ప్రింట్ చేయవచ్చు లేదా ఖాళీ కాగితం / పుస్తకంలో పూర్తి చేయవచ్చు.
- అన్ని కార్యకలాపాలు చేసే సమయంలో మీ పిల్లలకు మద్దతు ఇవ్వండి మరియు వర్క్‌షీట్‌లను పూర్తి చేయడంలో వారికి సహాయపడండి.
- ప్రతి కార్యాచరణకు సహాయపడే చిన్న వీడియో ఉంటుంది. ఈ వీడియో ఉపాధ్యాయులకు వాట్సాప్ ద్వారా పంపబడుతుంది లేదా ప్రతి వర్క్‌షీట్‌లో అందించిన లింక్ నుండి డౌన్‌లోడ్ చేయవచ్చు.
- చిన్న విజయాలను కూడా వేడుక జరుపుకోండి మరియు సరదాగా కుటుంబ సమయాన్ని గడపండి.

దశ 1
వెతకండి మరియు కనుగొనండి

ఇక మొదలు పెడదామా!

'ఒక భూమి - ఒక ఇల్లు'లో మొదటి అడుగు వేసే సమయం ఇది.

ఇందులో 3 వర్క్‌షీట్లు, 3 వీడియోలు ఉన్నాయి.

సూచిక

వీడియో V1A: ప్రకృతి ప్రతిచోటా!
ఈ వీడియోలో ఉన్న వారు ప్రకృతిని పరిశీలిస్తూ నడుస్తున్నట్టు మీరు కూడా ప్రకృతిని దృశ్యమానంగా అన్వేషించండి. https://youtu.be/-l-P_wqGX9o

వర్క్‌షీట్ W1A: నా ప్రకృతి పత్రిక
మీ ప్రకృతి పత్రికను తయారు చేయండి మరియు అందులో మీరు వీడియోలో చూసిన మొక్కలు మరియు జంతువులను గీయండి.

వీడియో V1B: ప్రకృతి మిత్రులు
మీ ఇంటిలో మరియు చుట్టుపక్కల ఉన్న మొక్కల, జంతువులపై దృశ్య కథనం.
https://youtu.be/uPM1Uyzbrkg

వర్క్‌షీట్ W1B: ప్రకృతి పరిశోధకులుగా వ్యవహరించండి!
మీ బాల్కనీ లేదా కిటికీ నుండి మీ ఇంట్లో మరియు మీ ఇంటి చుట్టూ చూడగలిగే మొక్కలను, జంతువులను కనుగొనండి. చూసినవాటిల్లో నుండి ఒక చిన్న మొక్క లేదా పువ్వును గీయండి.

వీడియో V1C: ప్రకృతి మరియు దేశం
భారతదేశం మరియు మీ రాష్ట్రంలోని మొక్కలు మరియు జంతువుల గురించి మరింత తెలుసుకోవడానికి వీడియో చూడండి. https://youtu.be/Rif16QRAMl8

వర్క్‌షీట్ W1C: నా రాష్ట్ర మొక్క మరియు జంతువు
మీ రాష్ట్ర జంతువు మరియు మొక్కను గీయండి.

నేర్చుకున్న విషయాలు మళ్ళీ పరిశీలిద్దాం
మీరు నేర్చుకున్న వాటిని పునఃపరిశీలించండి మరియు తిరిగి నివేదిక ఇవ్వండి.

ఒక భూమి-ఒక ఇల్లు కార్యక్రమం కూడా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) సాధించడంలో కూడా సహాయపడుతుంది.

దశ 1 ఈ క్రింది లక్ష్యాల కోసమే:

వీడియో V1A

ఇది వీడియో సమయం

ప్రకృతి ప్రతీ చోటా!

వీడియోలో చూపించిన విధంగా ఊహించుకుంటూ ప్రకృతిని అన్వేషించడం ప్రారంభిద్దాం.

వీడియోని ఈ లింక్‌లో చూడవచ్చు: https://youtu.be/-I-P_wqGX9o

వర్క్‌షీట్

W1A

నా ప్రకృతి పత్రిక

మీరు వీడియోలో గుర్తించిన అన్ని విషయాలను ఈ క్రింది డబ్బాలకు అనుగుణంగా గీయండి!

1. రంగులు

2. ఒక పెద్ద జంతువు

3. ఒక చిన్న మొక్క

4. ఒక చెట్టు

5. ఒక చిన్న జంతువు

6. ఒక పక్షి

ఆ ధ్వనిని గుర్తించండి

మీరు వీడియోలో విన్న శబ్దాలను పునరావృతం చేయండి. చేస్తున్నప్పుడు మీరు ధ్వని యొక్క మూలాన్ని గుర్తించారా? అలా అయితే, మీ సమాధానం వ్రాయండి లేదా గీయండి.

వాసన పీల్చండి

వీడియోను జాగ్రత్తగా చూడండి. పువ్వు వాసన ఎలా ఉంటుందని మీరు అనుకుంటున్నారు? దాన్ని వ్రాయండి.

వీడియో V1B

ఇది వీడియో సమయం

ప్రకృతి మిత్రులు!

మీ ఇంటి లోపల మరియు వెలుపల ఉన్న మొక్కలు, జంతువులపై దృశ్య కథనాన్ని చూడండి.

ఇక్కడ వీడియో వస్తుంది: https://youtu.be/uPM1Uyzbrkg

వర్క్‌షీట్

W1B

ప్రకృతి పరిశోధకులుగా వ్యవహరించు!

మన ఇంటిని చాలా జంతువులు సందర్శిస్తాయి మరియు కొన్ని మనకు తెలియకుండా మన ఇంటి సభ్యులవుతాయి. మీ ఇంటి చుట్టూ వెతకండి లేదా మీ ఇంటి కిటికీ నుండి వాటిని చూడండి.

వర్క్‌షీట్‌లో లేదా మీ పుస్తకంలో మీరు గుర్తించిన అన్ని జీవులను ఈ క్రింది క్రమ సంఖ్యలలో టిక్ చేయండి లేదా వ్రాయండి.

1. ఈగ



☐

2. బొద్దింక



☐

3. దోమ



☐

4. నల్లులు



☐

5. క్రిములు



☐

6. పురుగులు



☐

7. తూనీగ

☐

8. సీతాకొకచిలుక



☐

9. బల్లి



☐

10. కుమ్మరి పురుగు



☐

11. చీమ

☐

12. తేనెటీగ

☐

13. కందిరీగ

☐

14. సాలీడు

☐

15. ఎలుక

☐

16. ఉడుత



☐

17. ఏదైనా పక్షి

☐

18. కుక్క

☐

మీరు చూసిన అత్యంత ఆసక్తికరమైన జీవి మరియు మీరు గుర్తించిన ప్రదేశం యొక్క చిత్రాన్ని గీయండి. అందుకు నమూనా చిత్రాన్ని చూడండి.

నమూనా చిత్రం



వీడియో V1C

ఇది వీడియో సమయం

ప్రకృతి మరియు దేశం

భారతదేశంలో చాలా చెట్లు మరియు జంతువులు ఉన్నాయి. ఈ క్రింది వీడియోని చూసి వాటి గురించి తెలుసుకోండి. **ఇక్కడ వీడియో వస్తుంది:** https://youtu.be/Rif16QRAMl8

వర్క్‌షీట్

W1C

నా రాష్ట్ర మొక్కలు మరియు జంతువులు

(రాష్ట్రం పేరు)

నేను _____ లో నివసిస్తున్నాను.

మనం చిత్రాలు గీద్దాం

నా రాష్ట్ర జంతువు

నా రాష్ట్ర చెట్టు

నా రాష్ట్ర పక్షి

నా రాష్ట్ర పువ్వు

నేర్చుకున్న విషయాలు మళ్ళీ పరిశీలించు సమయం!

అభినందనలు! మీరు మొదటి దశని పూర్తి చేసారు

ఇప్పటి వరకు మనం నేర్చుకున్న వాటన్నిటిని చూద్దాం!

ఈ క్రింది జాబితాలో మీకు తెలిసిన అన్ని విషయాల క్రమ సంఖ్యలను టిక్ చేయండి లేదా వ్రాయండి.



1. నా చుట్టూ చాలా మొక్కలు మరియు జంతువులు ఉన్నాయి.



2. నా బాల్కనీ మరియు కిటికీ నుండి పక్షులను చూడగలను.



3. నా రాష్ట్ర జంతువు నాకు తెలుసు.

4. నా రాష్ట్ర వృక్షం నాకు తెలుసు.



5. నా రాష్ట్ర పువ్వు నాకు తెలుసు.



6. నా రాష్ట్ర పక్షి నాకు తెలుసు.